

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు

సోమవారం

28 జులై 2025 పేజీలు : 08


# విజన్ ఉన్న నాయకుడు మంత్రి నారాయణ

- పుట్టిన గడ్డకు న్యాయం చేయగలిగిన వ్యక్తి నారాయణ అంటూ వెల్లడి
- 5వ డివిజన్‌లో పార్కు ప్రహరీ గోడ ప్రారంభోత్సవంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు
- సిఎస్ఆర్ ఫండ్ ద్వారా రూ.4 కోట్లతో పార్క్ అభివృద్ధి
- వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో నారాయణ గెలవడం ఖాయం
- నగర అధ్యక్షుడు మామిడాల మధు



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

పుట్టిన నేల రుణం తీర్చుకోవాలని నిరంతరం తాపత్రయపడే వ్యక్తి మంత్రి పొంగూరు నారాయణ అని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ అన్నారు. ఆయన్ని గెలిపించుకోవడం నెల్లూరు ప్రజల అదృష్టం అన్నారు. జిల్లా ప్రజలు, సీఎం చంద్రబాబు నాయుడు పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్టుగా మంత్రి నారాయణ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఆయన నాయకత్వంలో పనిచేస్తూ ఉండడం గర్వంగా ఉందని అనురాధ అన్నారు. ప్రజల బాగోగులతో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం శ్రమిస్తున్న గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు. నెల్లూరు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పార్కులు అందుబాటులో తెచ్చిన ఘనత నారాయణకే చెందుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా పార్కులకు ఆధునికరణ పనులు చేస్తూ శ్రీకారం చుట్టరన్నారు. అందులో భాగంగా 5వ డివిజన్లోని బోడిగాడి తోట వద్ద పార్కును సీఎస్ఆర్ ఫండ్ సుమారు రూ.4 కోట్లతో ప్రారంభిస్తున్నట్లు అనురాధ తెలిపారు. ఈ క్రమంలో ఇవాళ రూ.91 లక్షలతో ప్రహరీ గోడకు భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మీడియాతో ఎండ్ టు ఎండ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి పూర్తి చేసిన ఘనత మంత్రి నారాయణకే దక్కుతుందన్నారు. పార్కుల్లో భద్రత ఉండాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు. మంచి మనసున్న వ్యక్తి నారాయణ అని తెలిపారు. ఇదే డివిజన్లో స్మార్ట్ షాప్‌లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అనంతరం నగర అధ్యక్షుడు మామిడాల మధు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో -మిగతా 2లో

## 31న నెల్లూరుకు వైఎస్ జగన్



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ఈనెల 31వ తేదీ గురువారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరు చెముదుగుంట జిల్లా సెంట్రల్ జైలు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నెల్లూరు సెంట్రల్ జైల్లో.. వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డితో జగన్మోహన్‌రెడ్డి ములాఖత్ అయ్యి వారిని పరామర్శిస్తారు. అనంతరం అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి.. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి జగన్మోహన్ రెడ్డి చేరుకొని వారిని పరామర్శిస్తారు. అనంతరం హెలిపాడ్‌కు తిరిగి చేరుకొని తాడేపల్లి బయలుదేరి వెళ్తారు.

### హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 31వ తేదీ నెల్లూరు జిల్లాలో పర్యటన ఖరారైన సందర్భంగా ఆదివారం వెంకటాచలం మండలం చెముదుగుంట గ్రామంలో ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సెంట్రల్ జైలుకు సమీపంలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.



## దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం..

## కృతజ్ఞతలు



దూదేకుల కులస్తులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న దూదేకుల కార్పొరేషన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్ సమావేశంలో దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

లోపల పేజీలో

## ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థానానికి చేరుకోవాలి

### ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ తిరగాబత్తిన శ్రీనివాసరావు

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :




నేటి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ తిరగాబత్తిన శ్రీనివాసరావు కోరారు. నెల్లూరు నగరంలోని టౌన్ హాల్‌లో నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం గౌడ సేవా సమితి ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షులు కోసూరు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గౌడ విద్యార్థుల ప్రతిభ పురస్కారాల అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అవుతున్న గౌడ సంఘీయులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఇంకా వెనకబడి ఉన్నారన్నారు. గౌడ కులస్తులు తమ బిడ్డలను పదవ తరగతితో ఆపకుండా ఉన్నత చదువులు చదివించాలని విజ్ఞప్తి చేశారు. కల్లు గీత పారిశ్రామికుల సంఘం జిల్లా అధ్యక్షుడు తోట ప్రభాకర్ గౌడ్, కోసూరు రాజశేఖర్ లు మాట్లాడుతూ గౌడ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న ఆకాంక్షతో దివంగత కోసూరు గోవిందయ్య ఈ ట్రస్ట్ తరపున విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను క్రమం తప్పకుండా అందిస్తున్నారన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా -మిగతా 2లో

## ఆగస్టు 1, 2వ తేదీల్లో

## మెగా జాబ్‌మేళా

### మంత్రి ఆనం



నెల్లూరు, మేజర్‌న్యూస్ :


ఆత్మకూరులో ఆగస్టు 1, 2వ తేదీల్లో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. పెరుమాళ్ళపాడు వ్యవసాయ క్షేత్రం ఆత్మకూరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగపరుచుకోవాలని -మిగతా 2లో

# క్వారీలలో వడ్డెరలకు 50 శాతం హక్కు కల్పించాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం ప్రథమ రాష్ట్ర మహాసభ – సందర్భంగా ఆదివారం ఉదయం 11 గంటలకు వీఆర్ కళాశాల నుంచి ఏసుగు సుందర్రామిరెడ్డి ఆడిటోరియల్ హాల్ వరకు వందలాది మందితో ప్రదర్శన చల్లా వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ మాట్లాడుతూ.. వడ్డెర వృత్తిదారులకు కంకర క్వారీలు, గ్రావెల్ ఎర్ర మట్టి కొండలు, వాటిపైన వడ్డెర వృత్తిదారులకు 50శాతం హక్కు కల్పించాలని, వడ్డెరల భద్రతకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయిన నేటికీ సమాజంలో కొన్ని వృత్తుల్లో ఉన్న వృత్తిదారుల పైన సామాజిక దాడులు, దౌర్జన్యాలు, మహిళలు పైన అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. వడ్డెర వృత్తిదారుల కుటుంబాలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాగా సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ చిన్నయ్య, ఉప్పు భాస్కర్, బెల్లంకొండ శ్రీనివాసులు, గుంజి మదన్మోహన్, దేవల్ల శ్రీనివాసులు, ఓసిసిఐ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు, దేరంగుల లక్ష్మీదేవి, ఉప్పు పద్మ, రజిని, వడ్డెర వృత్తిదారుల సంఘం బట్టల రత్తయ్య, తన్నీరు శ్రీరాములు, విడగొట్టి రమణ, చంద్రగిరి శివ నాగమల్లేశ్వర రావు, జిల్లా కార్యదర్శి బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, సంఘం జిల్లా అధ్యక్షులు, కోటకొండ వెంకటేష్, రాష్ట్ర నాయకులు జెడ్పిటి మోహన్, జిల్లా గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ వెంకయ్య, కృష్ణయ్య, గుంజి శ్రీకాంత్, నాగ, అరుణ, తదితరులు పాల్గొని ప్రసంగించారు,

## శ్రీశ్రీశ్రీ విజయ గణపతిస్వామి ఆశీస్సులు తీసుకున్న మాజీ ఎంపీ ఆదాల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 9వ డివిజన్ నవాబుపేట లోని బంగ్లాతోటలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ విజయ గణపతి స్వామివారి మహాకుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన శ్రీ స్వామివారి పవిత్ర పూజ కార్యక్రమాలలో నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వైవి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ విజయ గణపతి స్వామి వారి దేవస్థానం మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, షేక్ మొయిద్దిన్, కొండేటి నరసింహారావు, శ్రీధర్ బాబు, మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి, షేక్ అల్లాబక్షు, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ నియోజకవర్గంలోని నలుగురికి మంజూరైన రూ.9 లక్షల చెక్కులను బాధితులకు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అందజేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితోపాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అన్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధరరెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీకి అభినందనలు తెలిపిన షేక్ అబ్దుల్ మస్తాన్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించడమే కాకుండా శాసనమండలి ప్రివిలైజ్ కమిటీలో సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఆదివారం 42వ డివిజన్ వైసిపి కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ మస్తాన్, డివిజన్ కార్యకర్తలు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం.. కృతజ్ఞతలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక శాంతి నగర్‌లోని దూదేకుల సంఘం జిల్లా కార్యాలయంలో దూదేకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దూదేకుల కులస్తులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న దూదేకుల కార్పొరేషన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్ సమావేశంలో దూదేకుల సామాజిక వర్గం బాగా వెనుకపడి ఉందని, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి నెల్లూరు జిల్లా దూదేకుల అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి షేక్ సలీమ్ తెలిపారు. దూదేకుల సామాజిక వర్గానికి న్యాయం చేయాలని మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనేకసార్లు రాష్ట్ర అధ్యక్షులు పీర్ మహమ్మద్, బాబన్, నాగుల్ మీరా, రాష్ట్ర కమిటీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే టౌన్ హాల్‌లో జరిగిన దూదేకుల ప్రతిభా పురస్కార సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ దూదేకుల కార్పొరేషన్ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీనిచ్చారని, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ కొరకు కృషి చేసిన అందరికీ కూడా బీద మస్తాన్‌రావు యాదవ్ అభినందనలు తెలియజేశారు. త్వరలో దూదేకుల కార్పొరేషన్‌కు చైర్మన్, డైరెక్టర్లను నియమించి, 100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించి దూదేకులను ఆర్థిక సహాయం అందచేయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి మీరా సాహెబ్, మస్తాన్ వలి, షరీఫ్, జహీర్, చాంద్‌బాషా, హజరత్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1, 2వ తేదీల్లో మెగా జాబ్‌మేళా

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఆత్మకూరు నియోజకవర్గంతో పాటు నెల్లూరు జిల్లా నిరుద్యోగ యువతి యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో కోఆర్డినేషన్ జరుపుకొని ప్రముఖ కంపెనీలు హాజరయ్యేలా మెగా జాబ్‌మేళా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఆగస్టు 1వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించి, 2వ తేదీన అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసి స్పాట్ సెలెక్షన్ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మెగా జాబ్‌మేళాలో 1200 నుంచి 1500 మంది నిరుద్యోగ యువతకి అర్హతల మేరకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇంటర్వ్యూలు కొరకు వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, సలహాలు సూచనలు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా వాలంటరీలని ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్డీయే కూటమి పార్టీల ప్రతినిధులతో కోఆర్డినేషన్ కమిటీగా ఏర్పడి జాబ్‌మేళాకు వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తామన్నారు. సోషల్ మీడియాలో, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృతంగా ఆత్మకూరులో నిర్వహించే మెగా జాబ్ మేళా ప్రచారం చేయాలని మంత్రి సూచించారు. సాఫ్ట్వేర్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్, తదితర సంస్థల ప్రధాన కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు కూడా ఈ మెగా జాబ్‌మేళాను సద్వినియోగపరచుకోవాలని మంత్రి కోరారు.

## విజన్ ఉన్న నాయకుడు మంత్రి నారాయణ



(మొదటి పేజీ తరువాయి)

మంత్రి నారాయణ గెలుస్తారని.. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి మంత్రి నారాయణ అని కొని యాడారు. ప్రజల క్షేమమే తన క్షేమం అంటూ అభివృద్ధిలో ఎక్కడ రాజీలేని విధంగా నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీ మారుస్తున్న వ్యక్తి మంత్రి నారాయణ అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యకర్త ల కోసం సహాయనిధి ఏర్పాటు చేయడం.. ప్రజల కోసం ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు పార్కులు.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ.. రెండు రూపాయలకే మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం.. ఇలా అనేక కార్యక్రమాలు చేసి చెప్పిన విధంగా మాటకి కట్టుబడిన వ్యక్తి నారాయణ అని తెలిపారు. విజన్ ఉన్న నారాయణ లాంటి వ్యక్తిని ప్రజలు ఎన్నుకో వడం.. ఇటు ఎమ్మెల్యేగా, అటు మంత్రిగా ప్రజలు చేసుకున్న అదృష్టం అని తెలిపారు. ఈసారి వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలవడం ఖాయ మని తెలిపారు. కార్యక్రమంలో లెక్కల వెంకరెడ్డి, గంగాధర్, విజయమ్మ, శైలజ, శోభన, సుమన్, మణి, హబీబ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థానానికి చేరుకోవాలి



(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది మొత్తం 193 మంది విద్యార్థులకు 5వేల రూపాయల నగదుతో పాటు ఇతర విద్యా సామాగ్రిని అందజేశామన్నారు. భవిష్యత్తులో కూడా గౌడ సంఘీయులకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేదవాలు ఎంపిటిసి రావుల దశరథ రామయ్య గౌడ్ జడ్పిటిసి నాయుడు రాంప్రసాద్ జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బదుగు కృష్ణమూర్తి, డాక్టర్ బి మాధవులు, డాక్టర్ వెంకట చలపతి గౌడ్, రావుల లావణ్య, దిశా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి రామారావు, సీఐ జగన్మోహన్ రావు, రామకృష్ణయ్య, నడవడి ముత్యం గౌడ్, తాళ్ళ రాజా, చిన్న గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# కుదించుకొనిపోతున్న రోడ్లు

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- నగర రోడ్లపై నడవాలంటే ఎంత కష్టమో

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు ఆక్రమణలతో కుదించుకోబోతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై దృష్టి పెట్టకపోవడం విశేషం. నగరంలోని కాపు వీధి, ఆచారి వీధి, మండపాల వీధి, శిఖరం వారి వీధి, కాకర్ల వారి వీధి, చిన్న బజార్, పెద్ద బజార్, వాహబ్ పేట, ట్రంక్ రోడ్డు, లీలామహ ల్, పలు ప్రాంతాల్లో ఉన్న సైడ్ కాలువల పై ఆక్రమణలు, ర్యాంపులు వేసిన పట్టించుకునేవారు లేకపోవడం విశేషం. నగరంలో రెండు పెద్ద వాహనాలు పోవాలంటే కూడా వాహనదారులు పడే అవస్థలు వర్ణాతీతం. అదేవిధంగా నగరంలోని ట్రంక్ రోడ్లో ఉన్న కాలువలు పై ఒక పక్క అక్రమ నిర్మాణాలు, మరో పక్క రోడ్డు మీద అడ్డంగా వాహనాలు నిలిపివేస్తున్నాడంతో ఇటు ప్రజలతోపాటు, అటు విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో ఉన్న యూటర్న్ వద్ద ఆక్రమణలతో కుదించుకుపోయి వాహనదారులు నిత్యం ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. నగరంలో రోజురోజుకు జనాభా పెరుగుతున్నప్పటికీ అందుకు తగిన విధంగా ఆక్రములను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. మద్రాస్ బస్టాండ్ వద్ద నిత్యం ప్రజలకు ఆక్రమణలతో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ఉదయం పూట స్కూల్స్, కాలేజీ లకు పోయే విద్యార్థులు ఈ ట్రాఫిక్ సమస్యతో సకాలంలో పాఠశాలలకు, కాలేజీలకు చేరుకోలేక పోతున్నారు. ఒకపక్క ఆక్రమణ పెరిగిపోయి మరోపక్క విపరీతమైన వాహనాలు రద్దీతో విద్యార్థులు పడే అవస్థలు వర్ణాతీతం. నగరంలో మరోపక్క అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. ఎవరిష్టం వచ్చినట్టు వారు అనుమతులకు విరుద్ధంగా కొన్నిచోట్ల భవన నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై పర్యవేక్షించకపోవడం విశేషం. కొంతమంది ప్లానింగ్ కార్యదర్శులు ఎక్కడ భవన నిర్మాణాలు జరిగిన అక్కడికి వెళ్లిపోవడం దండకాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినొస్తున్నాయి. నగరంలో ఎక్కువగా అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి. నెల్లూరు రూరల్ ప్రాంతంలో కూడా నిబంధనలకు విరుద్ధంగా కొన్నిచోట్ల అపార్ట్మెంట్లు ఇష్టానుసారంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు వాటిని పట్టించుకోకపోవడం విశేషం. నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ ఇటీవల పలు అక్రమ నిర్మాణాలు గుర్తించి వాటికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించడం జరిగింది. కొంతమంది ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు నగరంలో భవన నిర్మాణాల అనుమతులకు సంబంధించి పరిశీలించకుండా నగరపాలక సంస్థ కార్యాలయానికి పరిమితమయ్యారని పలువురు అంటున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టకుండా ఏదో ఒక సమావేశం అంటూ వచ్చిన ప్రజలకు కూడా అందుబాటులో లేని విధంగా కొందరు అధికారులు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉంటున్నట్లు



పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మున్సిపల్ శాఖ మంత్రి పి .నారాయణ అక్రమ నిర్మాణాలపై టాస్క్‌ఫోర్స్ వేసి అట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే ఈసారి అలాంటి సంఘటనలు కనిపించకపోవడంతో నగర పాలక సంస్థ పరిధిలో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. కొందరు ప్లానింగ్ కార్యదర్శులు అంతా తామే అన్నట్టుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినొస్తున్నాయి. అదే విధంగా కొందరికి అర్హత లేకుండా ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినొస్తున్నాయి. ఇట్టి వారిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. డబ్బులు ఇస్తే కొందరు ఎంత పనున్నే ఈ విభాగంలో చేసేస్తున్నట్లు ఆరోపణలు వినొస్తున్నాయి. ఇకనైనా నగరపాలక సంస్థ పరిధిలో అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టి నగరపాలక సంస్థ పరిధిలో అనుమతులు ప్రకారం భవన నిర్మాణాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేర నియంత్రణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో, యువతతో అవగాహన కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ ఎస్పీ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భగస్వామ్యులు అయ్యేలా కార్యచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు మరియు బాల బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామాలలో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా మెగా ఉంచి, చెడు నడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న



వారిపై పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలపాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## జనసేన ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముత్తుకూరు మండలంలో హరిహర వీరమల్లు విజయోత్సవ ర్యాలీని ఆ పార్టీ నాయకులు ఘనంగా చేశారు. నియోజకవర్గ నాయకులు సురేష్ బాబు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. వాహనాలతో పెద్ద ఎత్తున ర్యాలీ కొనసాగింది. హరిహర వీరమల్లు కటౌట్ నెత్తిన పెట్టుకొని ర్యాలీ చేశారు. అనంతరం జనసైనికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం గురించి సమన్వయకర్త బొబ్బేపల్లి మాట్లాడారు. అన్ని రంగాల్లో పవన్ కళ్యాణ్ చక్కగా రాణిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాణి భవాని నాయుడు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమం యువతకు దిశానిర్దేశం

- దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం
- బీజేపీ నేత చిలకా ప్రవీణ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 19వ డివిజన్‌లోని 172 వ బూత్ వద్ద స్థానిక ప్రజలతో కలిసి ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం, బీజేపీ జిల్లా నేత చిలకా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మన్ కీ బాత్ కార్యక్రమంలోని అంశాలను ప్రజలకు వివరించారు. దేశ అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు పాల్గొనాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు. మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ యువతకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావడానికని వ్యాఖ్యానించారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు వచ్చిన విజయాలు, చంద్రయాన్-3 ప్రయోగం, ఇన్స్పైర్-మనక్ వంటి కార్యక్రమాలు, 200కు పైగా అంతరిక్ష స్టార్టప్‌లు-ఇవన్నీ భారత ప్రతిభను ప్రపంచానికి చాటుతున్నాయని తెలిపారు. యుఎన్ఈఎస్‌సీఓ వారసత్వ జాబితాలో 12 మరాఠా కోటలను చేర్చిన విషయాన్ని, భారత సంప్రదాయాలకు గౌరవం చాటి చెప్పేదిగా పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత ఝార్ఖండ్ గుమ్లా జిల్లాలో యువత చేపల సాగు వైపు అడుగులు వేయడాన్ని ప్రధాని ప్రశంసించారు. పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ వంటి అంతర్జాతీయ క్రీడల్లో భారత్ సాధించిన 600కు పైగా పతకాలు దేశ క్రీడా ప్రతిభకు ఉదాహరణ అన్నారు. ప్రధాని మోదీ లక్ష్యం విజన్ 2047ను సాధించాలంటే ప్రతి గ్రామస్తుడు, ప్రతి యువకుడు ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రకృతి పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం, డిజిటలైజేషన్, స్వచ్ఛ్ భారత్ వంటి అంశాలపై ప్రధాని చేసిన చర్చలు ప్రజలకు ఆచరణాత్మక మార్గాన్ని చూపిస్తున్నాయని తెలిపారు.

## అబ్దుల్ కలాంకు ఘన నివాళులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం వైసీపీ మండల కన్వీనర్ కొండా రాజగోపాలరెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. దేశం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరు అలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని దేశం కోసం పాటుపడాలన్నారు. అనం తరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, రమణారెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, దస్తగిరి అహ్మద్, షంషీర్, వీరారెడ్డి, సలీం, బాబు, దారపనేని చెన్నయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలతో సుపరిపాలన అందిస్తున్న చంద్రన్న

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమానికి, నిలువెత్తు రూపం నారా చంద్రబాబు నాయుడుని వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఆదివారం వింజమూరు మండలంలోని ఊటుకూరు పంచాయతీలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ఆధ్వర్యంలో, గ్రామ కమిటీ సారధ్యంలో, నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసి రైతన్నలకు చంద్రన్న అండగా నిలిచారన్నారు. పింఛన్లు పెంచి అందిస్తూ, వారి ఇంట చంద్రన్న పెద్దన్నగా నిలిచారన్నారు. అదేవిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, విద్యా శాఖలో నూతన వరవడి సృష్టిస్తూ, తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేశారని తెలిపారు. ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 13000 రూపాయలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ దే నని తెలిపారు. దీపం కనెక్షన్ ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఆగస్టు నుండి మరికొన్ని పథకాలు అమలులోకి వస్తాయన్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఏ గడపకు వెళ్ళిన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ అన్ని పథకాలు అందుతున్నాయని చంద్రన్న అద్భుత పాలన అందిస్తున్నారని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నిరంతర కృషివలుడు, త్యాగశీలి అంటూ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, జూపల్లి రాజారావు, యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు కటకం ప్రసన్నకుమార్, మాదినేని నరేంద్ర, బూత్ కన్వీనర్ అనుచూరి శ్రీనివాసులు, అంకి పెద్దయ్య మహిళా ఉపాధ్యక్షురాలు, వేలూరు నాగేంద్రమ్మ, గోరంట్ల నాగభూషణం, నాగమణి తదితరులు ఉన్నారు.

# ఉదయగిరి జిల్లా ఏర్పాటుపై పునఃసమీక్షించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రి వర్గ ఉపసంఘం కొత్తగా ఉదయగిరి జిల్లా ఏర్పాటుపై పునఃసమీక్షించాలని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు కె. వేణుగోపాల్ కోరారు. ఆదివారం ఉదయగిరిలోని ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబాటుకు గురై, జిల్లాలోని ఇతర ప్రాంతాలతో సమవృద్ధిపొందని ఉదయగిరి లాంటి నియోజకవర్గాలను ప్రభుత్వం వివక్షచూపడం సరికాదన్నారు. చరిత్రపరంగా ఎంతో ప్రసిద్ధి పొందిన ఉదయగిరి స్వాతంత్ర్యం వచ్చిననాటినుండి నిరాదరణకు గురైందన్నారు. జిల్లాకేంద్రానికి 135 కిమీ దూరమున్న ఈ ప్రాంతంలో అనేక ప్రజా

## నేతలారా ఇకనైనా మేలుకోరా

సమస్యలు దశాబ్దాలుగా పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికీ స్వాతంత్ర్యం నాటి సింగల్ రోడ్లతో నానాయాతనలు పడుతున్నామన్నారు. సాగునీరు అందించే వెలుగొండ, సోమశిల, గండిపాలెం ప్రాజెక్టులు దశాబ్దాలుగా ఆయకట్టు రైతులను నిరాశకు గురిచేస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఉదయగిరి ప్రాంతంలోని 20 మెట్ట మండలాలను కలిపి జిల్లాగా చేసి ఇక్కడి సమస్యలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తాము ఆరేళ్లుగా ఉదయగిరి ప్రాంత వెనకుబాటు తనాన్ని గుర్తించమని స్థానిక, జిల్లా శాసనసభ్యులతో, మంత్రులతో, సీఎంతో పలుమార్లు విన్నవించామని, గవర్నరు, ఉపరాష్ట్రపతితో పాటు జిల్లా కల్లెక్టర్లను కలిసామని జనవిజ్ఞానవేదిక జిల్లా నాయకులు దస్తగిరి అహమద్ చెప్పారు. జిల్లా ఉద్యమాన్ని అనేక రూపాలలో ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లామన్నారు. తమ అభ్యర్థనను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించాలని కోరారు. త్వరలో మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పి నారాయణను జిల్లాఉద్యమ నేతలు కలవనున్నామన్నారు. ఈ సమావేశంలో పూర్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘం ఉదయగిరి తాలుకా అధ్యక్షుడు ఖాదర్ బాషా, ఒక ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు కె.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పి4 కార్యక్రమం గాడితప్పుతుందా..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పి4 అనే సరికొత్త కార్యక్రమాన్ని రూపొందించి తద్వారా పేదకుటుంబాల్లో వెలుగు నింపాలని, ఆయా కుటుంబాలను పేదరికం నుండి పైకితేవాలన్న లక్ష్యంగా నిర్ణయించగా లక్ష్యం గాడితప్పుతుందా అని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో దాతలను గుర్తించి వారు గ్రామాలను దత్తత తీసుకునేలా తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించగా కొందరు దత్తత తీసుకున్నా సరైన ఫలితమివ్వలేదు. కాగా ఈదపా ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామాలను కాకుండా పేద కుటుంబాలను దత్తత తీసుకునేలా పి4 కార్యక్రమం రూపొందించి ప్రకటించారు. ఈకార్యక్రమం ద్వారా దాతలను గుర్తించి ఉత్సాహం చూపేవారిని మార్గదర్శకులుగా, పేదరికంతోఉన్న కుటుంబాలను గుర్తించి వారిని బంగారు కుటుంబంగా నామకరణం చేశారు. గతంలో దత్తత కార్యక్రమం దృష్ట్యా కొన్ని విమర్శలు వచ్చినా ఒక్కో దాత ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నందున కొన్ని కుటుంబాలైనా బాగుపడతాయని, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి తదితరాలు మురుగుపడనున్నాయని, ఆయా పేద కుటుంబాల్లో తగిన చైతన్యం వస్తుందని భావించసాగారు. ఆమేరకు రెండునెలల క్రితం ఆత్మకూరుకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించిన మార్గదర్శకులను, బంగారుకుటుంబాలను అక్కడకు రప్పించి లక్ష్యం వివరించి మార్గదర్శకులను సన్మానించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు పి4 కార్యక్రమ లక్ష్యసాధనకు తీవ్రంగానే యత్నిస్తున్నారు. కాగా తాజాగా సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది కూడా మార్గదర్శకులుగా నమోదు చేసుకోవాలని, కనీసం 3 బంగారుకుటుంబాలను గుర్తించి దత్తత తీసుకోవాలని అధికారులు వత్తిడితెస్తున్నారంటూ పలువురు చర్చించుకోవడం మేజర్‌న్యూస్ చెవినబడింది. సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది నెలజీతం 30వేల రూపాయలు కాగా వారే కుటుంబపోషణ కష్టతరంగా కొనసాగించుకుంటుంటారు. అలాంటి వారు పేద కుటుంబాలను దత్తత తీసుకొని కొంత వ్యయం భరించడం సాధ్యమా, ఇది సబబేనా అని కూడా ప్రశ్నిస్తున్నారు. పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారికి ప్రభుత్వ సంక్షేమఫలాలు అందేలా, ఆకుటుంబాల్లో బిడ్డలు విద్యాభ్యాసం గావించేలా, ప్రభుత్వం ద్వారా వైద్యసేవలు పొందేలా అవగాహన కల్పించడం, చైతన్యపరచడం, ఉపాధికి అవకాశాలు చూపడం సరే కానీ వారి జీతాల్లో కొంతమొత్తం వెచ్చించే పరిస్థితి మాత్రం విడ్డూరంగా ఉందని భావిస్తున్నారు. 3నుండి5 కుటుంబాలను దత్తత తీసుకోవాలంటూ ఉద్యోగలపై అధికారులు వత్తిడి తెస్తున్నారని సమాచారం. ఈవిషయమై ఉపాధ్యాయుల్లో కూడా చర్చనీయాంశంగా కన్పిస్తోంది. ఆగస్టు15నాటికి బంగారు కుటుంబాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరం చేయాలంటూ ప్రభుత్వం నుండి జిల్లా అధికారులకు ఉత్తర్వులందాయని, ఈమేరకు స్థానిక అధికారులు ఉద్యోగులపై వత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. ఇలాంటి నిర్ణయాలు లక్ష్యాలను సాధిస్తాయా, ఆశయం నెరవేరుతుందా అనే ప్రశ్న వినిపిస్తోంది. ఆర్థికస్థితి మంతులను గుర్తించి వారిని సమ్మతింపజేసి స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా చేసి వారికి బంగారు కుటుంబాలను అప్పగిస్తే కొంతమేరకైనా ప్రయో జనకరంగా ఉంటుందని, ఉద్యోగులను మార్గదర్శకులుగా చేసే యోచన సరికాదన్న అభిప్రాయం పలువురిలో వ్యక్తమవుతోంది. ఈవిషయమై కొందరు సిబ్బంది అభిప్రాయం చూస్తే వత్తిడి చేస్తున్నారన్న పరిస్థితి కన్పిస్తుండగా మరికొం దరైతే గ్రామాల్లో దాతలను గుర్తించి సమ్మతింపజేయాలని కోరుతూనే స్వచ్ఛందంగా మీరు కూడా దత్తత తీసుకోవాలని సూచి స్తున్నట్లుగా అభిప్రా యపడుతున్నారు. మరి రానున్న రోజుల్లో ఎలా జరుగుతుందో చూడాల్సి ఉంది.

## ఓణీల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**కలిగిరి/ వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం వెలగపాడు పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన రావూరి చైత్ర ఓణీల వేడుకలకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన చైత్రను మంగళాక్షితముతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల తెలుగుదేశం కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి చైత్ర కుటుంబ సభ్యులు బంధువులు ఉన్నారు.

## కైలాసం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం ముదివర్తి పాలెంలో భారతదేశ ప్రధానమంత్రి మోదీ 11 సంవత్సరాల సంక్షేమం అభివృద్ధి సుపరిపాలన గురించి ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు సుదీప్ రెడ్డి, సిహెచ్ గాంధీ, సతీష్ రెడ్డి, వెంకట్రావు, పరందామయ్య, అవినాష్‌రెడ్డి, శివప్రసాద్, శ్రీనివాసులు, లలితమ్మ, శరత్, రాంబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కలాం వర్ధంతి




**కావలి, మేజర్‌న్యూస్ :** అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత మాజీ రాష్ట్రపతి, అణు శాస్త్రవేత్త ఏపిజె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రెడ్‌క్రాస్ భవనంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ట్రస్ట్ వ్యవస్థాపకులు పఠాన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం రాష్ట్రపతి ఐనా నిరాడంబరంగా జీవించారని, పదవీ విరమణ తరువాత విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం కోసం పలు విద్యాసంస్థలలో ప్రసంగించి, విద్యార్థులను చైతన్య పరిచారని పేర్కొన్నారు. భారతదేశాన్ని అణుశక్తితో రక్షణ పరంగా తిరుగులేని శక్తిగా మాలిచారని వివరించారు. అనంతరం పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, ముఖ్య అతిధి ప్రసన్న, ట్రస్ట్ కమిటీ సభ్యులు పి.శ్రీకాంత్, బి.శ్రీను, కిరణ్, అశోక్, సుభాని, రాజు, వెంకటేశ్వర్లు, వసంత్ పాల్గొన్నారు.

## కొనసాగిన ఎన్ఎంయూఏ ఉద్యోగుల నిరసన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండోరోజైన ఆదివారం తెల్లవారుజామున కూడా ఎన్ఎంయూఏ ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలు ధరించి నినాదాలతో కూడిన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థకు అప్పగించే నిర్ణయానిన ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తావదీని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎంయూఏ నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజేవైఎం ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన భారత జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని ఈరోజు బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయుడు ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ ర్యాలీ వీఆర్సీ సెంటర్ నుండి ప్రారంభమై నగరంలోని ప్రధాన రహదారులపై గాంధీ బొమ్మ వద్ద ముగిసింది. పతాకాలు, జాతీయ జెండాలు, దేశభక్తి నినాదాలతో కొనసాగిన ఈ ర్యాలీలో యువత భారీగా పాల్గొన్నారు. జవాన్ల త్యాగాలను గుర్తు చేస్తూ పత్రలపై సందేశాలతో ప్రజల్లో దేశభక్తిని చాటే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బిజేవైఎం నాయకులు మాట్లాడుతూ.. కార్గిల్ యుద్ధం భారత యువతకు ప్రేరణగా నిలిచింది. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు ఇది నివాళిగా చేస్తున్న కార్యక్రమం' అని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న యువత 'భారత్ మాతా కీ జై', 'వందే మాతరం' అంటూ నినాదాలు చేసి దేశభక్తి జలపాతంలా ఉప్పొంగించారు. కార్యక్రమం పూర్తయిన అనంతరం గాంధీ బొమ్మ వద్ద మౌనప్రార్ధనతో వీరులకి శ్రద్ధాంజలి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకశిరి ఫణి రాజు, కార్యదర్శి రత్నం నాయుడు, రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, కుప్పా ప్రసన్న ముని పిడుగు లోకేష్, గంట విజయ్, చిలుకా ప్రవీణ్, మస్తాన్ గౌడ్, కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రసాద్, మస్తాన్, సాంబశివారెడ్డి, మారం కృష్ణ, బట్టు రఘురామయ్య, వెంకటేష్ మాచిరాజు, మదన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# కృష్ణ చైతన్య కళాశాలలంటే క్రమశిక్షణకు మారుపేరు




## విద్యా సంస్థల చైర్మన్ కృష్ణారెడ్డి వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణ చైతన్య విద్యాసంస్థలంటే క్రమశిక్షణ కలిగిన విద్యావిధానానికి స్ఫూర్తిని కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్, ఫౌండర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం అనిత హాల్ ఆడిటోరియంలో జరిగిన విద్యాసంస్థల సక్సెస్ మీట్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణ చైతన్య విద్యా సంస్థలు నాక్ అక్రిడేషన్, యుజీసీ అటానమస్ సాధించడంతో కళాశాల యజమాన్యం సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య విద్యాసంస్థల దినదిన అభివృద్ధి గురించి ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఆర్వి కృష్ణారెడ్డి వివరించారు. 27 సంవత్సరాల కిందట కృష్ణ చైతన్య విద్యాసంస్థలను స్థాపించి ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించామని తెలిపారు. ప్రతి సబ్జెక్టులో నిష్ణాతులైన అధ్యాపక సిబ్బంది కలిగి ఉండడం తమ సంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. కృష్ణ చైతన్య విద్యా సంస్థలు నాక్, యూజీసీ అటానమస్ గుర్తింపు పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ విద్యాసంస్థలు ఈ ఘనత సాధించడానికి విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఆధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి ఎనలేనిది అన్నారు.

అనంతరం కృష్ణ చైతన్య విద్యా సంస్థలు న్యాక్ అక్రిడేషన్, యుజిసి అటానమస్ సాధించడంలో సహకారం అందించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఆర్వి కృష్ణారెడ్డి పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డీన్ రామాంజనేయులు రెడ్డి,డిగ్రీ కళాశాల డీన్ సుధారాణి, పిజి కళాశాల డీన్ జ్యోతి, ప్రిన్సిపల్ నాగయ్య కళాశాల హెచ్‌ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విఎస్‌యూ అధ్యాపకులకు గేమ్ చేంజర్ 2025 అవార్డులు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** హైదరాబాద్‌లో అట్టహాసంగా నిర్వహించిన 'విశ్వగురు ఓల్డ్ రికార్డ్స్-గేమ్ చేంజర్ 2025' అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నెల్లూరుజిల్లా కాకుటూరుకు చెందిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యు)కి చెందిన ఇద్దరు అధ్యాపకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నారు. బయోటెక్నాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా సేవలందిస్తున్న డా. ఉదయ్ శంకర్ అల్లం "సైన్స్ అండ్ టెక్నాలజీ-కమ్-సోషియల్ సర్వీస్' విభాగంలో జాతీయ స్థాయి గేమ్ చేంజర్ అవార్డు-2025 పొందారు. అదేవిధంగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా సేవలందిస్తున్న డా. బి. వెంకట సుబ్బారెడ్డి 'కమ్యూనిటీ డెవలప్‌మెంట్' విభాగంలో రాష్ట్రస్థాయి గేమ్ చేంజర్ అవార్డు-2025 అందుకున్నారు. ఈ పురస్కారాలను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ లక్ష్మీ నారాయణ అలిశెట్టి గారి చేతుల మీదుగా అందుకున్నారు. వృత్తిపరంగాను, సామాజికంగా కూడా విశిష్ట సేవలందిస్తూ విశ్వవిద్యాలయానికి గౌరవం తీసుకొచ్చిన వీరిని వీఎస్‌యు ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, సచివులు డా. కే. సునీత, ప్రిన్సిపాల్ సిహెచ్ విజయ తదితరులు అభినందించారు.




# ఆగని తెల్లరాయి తవ్వకాలు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి మండలం చీపినాపి గ్రామం నందు తెల్ల రాయి గనులు ఎక్కువగా ఉన్నాయి. తెల్లరాయికి విదేశాల్లో గిరాకీ ఎక్కువగా ఉంది. దీంతో కొందరి నేతలు అనుమతులు లేకపోయినా అక్రమంగా తెల్లరాయి తవ్వకాళ్ళు చేపట్టి టిప్పర్ల ద్వారా రాత్రికి రాత్రికి బయటకు తరలించి వేస్తున్నారు. దీంతో గనులు కరిగిపోతున్నాయని, ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తెల్లరాయి అక్రమ రవాణా విషయం అధికారులకు తెలిసిన తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అక్రమంగా తరలిస్తున్న తెల్లరాయిని సైదాపురం తరలిస్తున్నారని, అక్కడినుంచి విదేశాలకు తరలి వెళ్తుందని స్థానికులు తెలిపారు. ఉన్నతాధికారులు అక్రమ తెల్లరాయి తవ్వకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# క్రీడలపై యువత దృష్టి సారించాలి

▸ దొడ్ల మల్లికార్జున్ రెడ్డి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** క్రీడలపై యువత దృష్టి సారించాలని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జున్ అన్నారు. ఆదివారం మార్నింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నరసాపురం ఎంవి.ఆర్.ఆర్ పాఠశాలలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జునతో పాటు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల అనిల్ విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. మార్నింగ్ స్టార్స్ యూత్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ నరేష్, సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాల అభినందన సభ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** జిల్లా గౌడ్ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ్ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌడ్ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల అభినందన సభ కార్యక్రమం నెల్లూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఇందుకూరుపేటకు సంబంధించిన గౌడ్ సంఘం నేత జనార్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ నూతనంగా బాధ్యత స్వీకరించిన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రీ నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్‌ని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రీకి అభినందనలు తెలియజేశారు. పలు విషయాల గురించి చర్చించారు.

## మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి హానికరం : లోక్‌అదాలత్ మాలకొండారెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మానవాళికి ప్రమాదకరమని లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల వినియోగ నిషేధ చట్టంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఎదగాలని కోరినారు సమాజంలో యువత నల్ల ముందు గంజాయి బ్రౌన్ షుగర్ వంటి మత్తు పదార్థాలను సేవించడం వలన యువత నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకానందుని బోధనల ప్రకారం ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన ఆరోగ్యవంతమైన యువత ఈ సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ఈ మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే దుష్ఫలితాలపై యువతకు అవగాహన పెంచాలని పౌర సమాజాన్ని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# సౌత్ మోపూర్‌లో సీపీఐ మండల 23వ మహాసభలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల వారికి 100 సంవత్సరాల నుంచి అండగా నిలుస్తున్నది. కేవలం ఎర్రజెండా మాత్రమే నని, సిపిఐ నాయకత్వంలో రూరల్ మండలంలో 2000 ఎకరాలను, పంపిణీ చేసిన చరిత్ర ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి ఉందని నెల్లూరురూరల్ మండల భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 23వ మహాసభలను సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలోఎర్రజెండాకు100 ఏళ్ళ పూర్తిఅయినసందర్భంగా జరుగుతున్నటువంటి ఈ తరుణంలో పార్టీని మరింత బలోపేతంచేసేందుకు శాఖల నుండి మండల స్థాయిలలో మహా సభలు పూర్తిచేసుకుని ఆగస్టు మూడు నాలుగు తేదీలలో జిల్లా మహాసభను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. నెల్లూరు రూరల్ మండల మహాసభకు కార్యదర్శి చిన్న అంకయ్య అధ్యక్షత వహించగా, సిపిఐ సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి పముజుల దశరథ రామయ్య సిపిఐ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సిపిఎం జాతీయ సమితి నాయకులు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతి పట్ల సంతాపం తెలియ చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు, అనంతరం జరిగిన సభలో జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య, సిపిఐ సీనియర్ నాయకులు వి.రామరాజు, పముజుల దశరథ రామయ్య తదితరులు మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ సర్కార్ రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ అబద్దాలు చెప్పుదేశాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు కేంద్రంలో అధికారం చేపట్టి దాదాపు 11 సంవత్సరాలు పూర్తి అవుతున్న నరేంద్ర మోడీ 68 దేశాలు తిరిగి వచ్చాడే కానీ దేశంలో మణిపూర్లో ప్రజలు అల్లాకల్లోలంలో ఉంటే వారిని పరామర్శించేందుకు వెళ్లేందుకు నరేంద్ర మోడీకి టైం లేదని ఇటువంటి వారా మన దేశాన్ని పాలించేది అని వీరిపై పోరాటం చేసేందుకుఎర్రజెండా, భారత కమ్యూనిస్టుపార్టీ తన వంద సంవత్సరాల చరిత్రతో ఒంగోలులో జరిగే ప్రతి రాష్ట్ర మహాసభలలో సుదీర్ఘంగా చర్చించిపోరాటానికి ప్రణాళిక రూపొందించు కోవడం జరుగుతుందన్నారు అందుకని ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలకు నెల్లూరు రూరల్ ప్రాంతం నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గం కమ్యూనిస్టులకు పురిటి గడ్డగా ఉన్నటువంటి ఈనియోజకవర్గం నుంచి మోడీగద్దాదిగేంతవరకు అలుపెరుగని పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో పలు ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో భూ పోరాటం చేసి వేలాది మందికి భూమిలి భూములు పంపిణీ చేసిన ఘన చరిత్ర గల జిల్లా అని అటువంటి జిల్లాలో పార్టీ పూర్వ వైభవాన్ని పుచ్చుకునేందుకు విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, ప్రతి కార్యకర్త ఎర్రజెండా చేత పట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరిస్తూజిల్లా, రాష్ట్ర మహాసభలకు రావాలని అన్నారు. ముఖ్యంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టి పాలెం కలుజు వద్ద జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకోవాలని దీనిపైన గతంలో చాలాసార్లు పోరాటం చేసిన ప్రభుత్వం మాటలకు ప్రవేటు పోయింది కానీ ఆచరణలో దాల్చలేదని దీనిపై స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపి అక్కడ ప్రమాదాలు జరగకుండా నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఈ మహాసభ తీర్మానం చేసింది. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి నూతన కమిటీని




21మంది తోఏకగ్రీవంగా ఎన్నుకొనగా కార్యదర్శిగా చిన్న అంకయ్య, సహాయ కార్యదర్శిగా ఆదినారాయణలను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి చిన్న అంకయ్య మాట్లాడుతూ.. ఈ మహాసభకు ఎంతో సహాయ సహకారాలు నిలిచిన దాతలకు జిల్లా సిపిఐ నాయకులకు మహాసభకు హాజరైన నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలలో నుంచి వచ్చినటువంటి కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ తనను కార్యదర్శిగా ఎదుకున్నందుకు తన శాయశక్తుల పార్టీ ప్రజా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్, నందిపోగు రమణయ్య,చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పముజుల హరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు చల్లా నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహాసభలో సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్స్ పముజుల దశరథరామయ్య, చల్లా నరసయ్య, తిరువీధుల పోలయ్య తదితరులను ఘనంగా సత్కరించారు.

# మంత్రి 'ఆనం' సారధ్యంలో ఆత్మకూరులో మెగాజాబ్‌మేళా

- ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు
- పాల్గొననున్న 60కంపెనీలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఈనియోజకవర్గానికి శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పెద్దఎత్తున మెగాజాబ్‌మేళా నిర్వహించేలా నిర్ణయించారు. ఆనం రామనారాయణరెడ్డి సంక్షేమం సాధించినా, అభివృద్ధి చేసినా భారీగా, ప్రత్యేకంగా, ప్రజలకు బాగా ఉపయోగపడేలా, శాశ్వతప్రాతిపదికన చేయడం అందరికీ తెల్సిందే. అదేబాటలో గతంలో నిర్వహించిన జాబ్ మేళాలకు భిన్నంగా పెద్దఎత్తున ఈదపా జాబ్‌మేళా నిర్వహించి వందలాది మందికి మంచి బహుళజాతికంపెనీల్లో ఈనియోజకవర్గ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న సంకల్పంతో అనేక కంపెనీల ప్రతినిధులతో, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులతో చర్చించి ఆగస్టు 1,2తేదీల్లో ఆత్మకూరులో జాబ్‌మేళా నిర్వహించేలా రంగం సిద్ధం చేశారు. ఈవిషయమై ఎక్కడ నిర్వహించాలి, ఎలా నిర్వహించాలి అనే అంశాలగురించి మంత్రి రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని వివిద శాఖల, కంపెనీల అధికారులతో ప్రత్యేకంగా ఇటీవల సమావేశం నిర్వహించి చర్చించారు. మంత్రి ఈ జాబ్‌మేళాను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి వూలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభింపజేయాలన్న తలంపుతో ఉండగా నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఆంధ్రా ఇంజనీరింగ్‌కాలేజిలో నిర్వహించేలా నిర్ణయించారు. ఆమేరకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ఆత్మకూరులో నిర్వహించిన జాబ్‌మేళాల్లో నిరుద్యోగయువత మోసపోయిన విధంగా కాకుండా ఈదపా యువతకు ఖచ్చితంగా ఉద్యోగావకాశాలు లభించేలా మెగా జాబ్‌మేళాకు రూపకల్పన చేశారు. అత్యంత పకడ్బందీగా ఈ జాబ్‌మేళా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నిరుద్యోగులుగా ఉన్న యువత వారి దరఖాస్తులను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అనుసంధానం అయ్యేవిధంగా క్యుఆర్ కోడ్ విడుదల చేసి ఈదరఖాస్తులను లింక్‌చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రవేటు కంపెనీలలో యువతకు పూర్తి స్థాయి భద్రత లభించేలా కార్యక్రమంను మంత్రి ఆనం రూపొందించారు. దాదాపు 60కంపెనీల వారు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలంటూ మీడియాద్వారా, మైక్‌లద్వారా, సమావేశాలద్వారా ముమ్మరంగా ప్రచారంగావిస్తున్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధి,సంక్షేమం, సమస్యల పరిష్కారం, మౌళికవసతుల కల్పనలో శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు మరింతగా ప్రయోజనం ఉండేలా చేస్తుంటారు. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రిగా ఉన్న సమయంలో ఆత్మకూరును మున్సిపాలిటీగా మార్చడం, రెవిన్యూడివిజన్ ఏర్పాటు చేయించడం, జిల్లా ప్రభుత్వవైద్యశాల ఏర్పాటు చేయించడం, అనేక ప్రత్యేక విద్యాసంస్థలను నియోజకవర్గ కేంద్రంతోపాటు అన్ని మండలాలకు మంజూరు చేయించడం, అనేక వంతెనలు, రోడ్లు నిర్మించడం, చేజర్ల మండలం, తిరుపతి, శ్రీకాళహస్థికి అనుసంధానం అయ్యేలా పెన్నానదిపై అతిపెద్ద వంతెన ఏర్పాటు, ఆత్మకూరుకు 62కోట్లతో బృహత్తర త్రాగునీటిపథకం, అనేక భవనాలు, అతిధిగృహాలు, స్టేడియం, కూరగాయల, చేపల మార్కెట్లు తదితరాలను అనేకం శాశ్వతప్రయోజనకరంగా ఆయన చేశారు. ఈదపా జాబ్‌మేళా కూడా వాస్తవంగా నిరుద్యోగులకు ప్రయోజనం కల్గించేలా ఉండాలన్న లక్ష్యంగా ఆలోచనచేస్తున్నారు. డిఆర్‌డివో మాజీ చైర్మెన్, రాష్ట్రప్రభుత్వ సలహాదారు డాక్టర్ గుండ్రాసతీష్‌రెడ్డి సహకారం కూడా తీసుకుంటున్నారు. జాబ్‌మేళా నిర్వహించే తేదీని, క్యూఆర్‌కోడ్‌ను ప్రకటించారు. రామనారాయణరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నారు. ఆర్డీవో పావనితోపాటు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యూం, రీజనల్‌ప్లేస్‌మెంట్ అధికారిణి కిరణ్మయి, నెల్లూరు జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి జనార్ధన్, స్థానిక పాలిటెక్నిక్, ఐటిఐల ప్రిన్సిపాల్స్, చెన్నై ఎంవోబిఐ గ్రూప్ కంపెనీ హెచ్‌ఆర్ బిజినెస్‌హెడ్ స్వామినాధన్, కన్నన్, డిఆర్‌డివో సైంటిస్ట్ శ్రీనివాసులు తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా బీద



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ అభ్యర్థి బీదరవిచంద్ర బీసీ సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ చైర్మన్గా నియమించబడడం పట్ల జిల్లా తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ వింజమూరు మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతిగా బీసీ వర్గ సంక్షేమానికి పాటుపడుతున్నాడని చెప్పడానికి ఈ నియామకం ఒక ఉదాహరణగాచెప్పవచ్చు అన్నారు. అలాగే బీసీ సంక్షేమ సంఘ కమిటీ చైర్మన్‌గా బీద వెనుకబడిన వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## వైద్యఖర్చులకు ఆర్థికసాయం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని జీ.చెరువుపల్లి గ్రామానికి చెందిన తమ్ములూరి చినపెంచలయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చెన్నై విజయ వైద్యశాలలో చికిత్స పొందుతుండడంతో ఆదివారం ఉదయ గిరి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పెంచలయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుక ఉన్నారు. అనంతరం తక్షణసాయం కింద పార్టీ తరపున రూ.10 వేలు, న్యాయవాది కాకు మురళికృష్ణ బార్ అసోసియేషన్ తరుపున రూ.10 వేలు కుటుంబ సభ్యలకు అందజేశారు. పెంచలయ్య పరిస్థితిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి కుటుంబాన్ని ఆదుకునేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు అనంతశెట్టి ఏడుకొండలు, అల్లూరి రవీంద్ర, కల్లూరి సురేంద్రరెడ్డి, కిరణ్, శ్రీనివాసులు, రసూల్, రవికుమార్, కుర్రా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యంగా పోలేరమ్మ పొంగళ్ళు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఐకమత్యంగా గ్రామస్తులు ఉండి గ్రామ దేవత పోలేరమ్మ పొంగళ్ళు నివేదన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసామని రాంనగర్ గ్రామ పెద్దకాపు వాయిల వెంకట రమణయ్య అన్నారు. ఆదివారం ఆయన గ్రామస్తులు కలిసి మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. ఆరాధ్య దైవం అమ్మవారికి ఘనంగా కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దకాపు మాట్లాడారు. పోలేరమ్మకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసామని ఆయన తెలిపారు. భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు నివేదన చేసుకున్నట్లు తెలియజేశారు. విచ్చేసిన వారందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అకాలంగా నిమ్మ చెట్లను తొలగించడం ప్రభుత్వానికి తగదు

- కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం చేసిన నేదురుమల్లి
- నిమ్మ పంట రైతు కుటుంబాన్ని పరామర్శించిన నేదురుమల్లి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని మొలకపూండ్ల రెవెన్యూ పరిధిలోని 793 సర్వే నెంబర్‌లో 114 ఎకరాలు ప్రభుత్వ భూమిలో కమ్మ వారిపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీలు బీసీలు గత 40 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు సదరు భూమిపై అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పల్లెటి వెంకటేశ్వర్లు నాయుడు పిజి ఆర్ఎస్‌లో పిటిషన్ పెట్టి అది ప్రభుత్వ భూమి అని అధికారులపై ఒత్తిడి ఇచ్చి గ్రామంలోని తురక మస్తానయ్యను పొలంలోనికి ప్రవేశించకుండా ఇబ్బందులకు గురిచేస్తూ చేతికొచ్చిన పంటను దక్కనికుండా తహసీల్దార్ విఆర్వోల ద్వారా నోటీసులు ఇచ్చి కాపులో ఉన్న 500ల నిమ్మ చెట్లను తీసివేయడం అనేది చాలా బాధాకరమైన విషయమని ఏదైనా విషయం ఉంటే ప్రభుత్వం సదరు భూమిని రెవెన్యూ ఆధీనంలో తీసుకొని ఉండాలి తప్ప నిమ్మ చెట్లను పూర్తిగా నేల మట్టం చేయడంపై వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి సరికాదని తెలిపారు. అధికారం ఉన్నదని సీఎం క్యాంప్ ఆఫీసు నుండి ఓ ఐఏఎస్ అధికారి అధికారులను ఒత్తిడి చేసి తీసివేయడం జరిగిందని ఆగ్రహం వ్యక్తపరిచారు. గద్దల తిప్ప వద్ద రైతులు సాగు చేసుకుంటున్న నిమ్మ చెట్లను అకారణంగా తొలగించిన ప్రదేశాన్ని పరిశీలించిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ కుమార్ రెడ్డి 500 నిమ్మచెట్ల 15 ఏళ్ల వయసు వరకు తీసుకొచ్చి తీరా పంట నోటికి చేరే సమయానికి కూకటి ఏళ్లతో సహా పెక్కిలించి పడేయడంపై చూసిన ప్రజానీకం అందరు కూడా కుటుంబంలో ఒక కన్నబిడ్డను కోల్పోతే ఎంత రోదిస్తారో అంతకంటే ఎక్కువగా చేశారని ఆ చెట్లను పెంచడానికి నీరు లేని మెట్ట భూమిలో 15 సంవత్సరాల శారీరిక కష్ట ఫలితాన్ని నాశనం చేయడంపై పలువురు ప్రజానీకం మండిపడుతున్నారని చేతనైతే పేద ప్రజలకు సాయం చేయలే తప్ప కీడు ఎటు మాత్రం తలపెట్టరాదని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. అనంతరం రైతులను వారి ఇళ్ల వద్ద పరామర్శించిన నేదురుమల్లి రామకుమార్‌రెడ్డి పేద ప్రజలకు ఎల్లవేళలా వైఎస్ఆర్సిపి నాయకులు అండగా ఉంటారని అధైర్య పడవద్దని బాధితులకు కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది.

### ప్రభుత్వంపై ధ్వజమెత్తిన నేదురుమల్లి రామకుమార్ రెడ్డి

500 ప్రాణాలను ప్రభుత్వం తీసింది.దీనికి ప్రభుత్వం మూల్యం చెలించుకోవాలి. ప్రభుత్వ భూమిలో నిమ్మ చెట్లు సాగు చేస్తే వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలే తప్ప వాటి ప్రాణాలు తీసే హక్కు ప్రభుత్వానికి ఎక్కడ ఉంది. పేదలపై ప్రభుత్వానికి ఇంత కక్ష్య సాధింపు ఎందుకు.సీఎంవో కార్యాలయంలో పని చేసే ఐఏఎస్ అధికారి పేరు చెప్పి కూటమి నేత కనుపంలో ఇది జరిగింది. పేదల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుంది. రైతుల పక్షాన నేను న్యాయస్థానాన్నీ ఆశ్రయిస్తా. నేదురుమల్లి రామకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, సైదాపురం ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్, మండలంలోని పలు గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు, రాపూరు మండల వైసిపి నాయకులు, రైతులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాకుంభమేళాకు మంత్రి ఆనంను ఆహ్వానించిన కమిటీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో అత్యంత ప్రాచీనచరిత్ర, స్థలమహత్యం కలిగిన శ్రీశ్రీశ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ అలఘునాధ స్వామి ఆయంలో ఆగస్టు 5, 6, 7 తేదీల్లో భారీఎత్తున నిర్వహించనున్న మహాకుంభమేళాకు హాజరుకావాలని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఆదివారం మంత్రిని కలిసిన సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి మహాకుంభమేళా ఆహ్వానపత్రికను కూడా అందించి ఆహ్వానించారు. ఈ ఆలయ పూన:నిర్మాణానికి, ఉత్సవాలకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహాయ సహకారాలందిస్తుంటారు. ఆలయాన్ని పునర్నిర్మించి 12సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేకంగా భారీ స్థాయిలో మహాకుంభమేళా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని వారు మంత్రి రామనారాయణరెడ్డిని ఆహ్వానించారు. 7వతేదీ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని మంత్రి ఆనం వారికి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుడుముల సుధాకర్‌రెడ్డి, సోమవరపు యానాదిరెడ్డి, కె.వి.శేషారెడ్డి, సుధాకర్‌రెడ్డి, అర్చకులు విశ్వనాధం శ్రీనివాసశర్మ, ఇంకా పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్‌భక్త పెంచలస్వామి ఆరాధనోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం దేపూరులో వెలసియున్న శ్రీశ్రీశ్రీ హనుమాన్‌పెంచలస్వామి 35వ ఆరాధనోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి కుటుంబసభ్యులైన నాయుడు భాస్కర నాయుడు, నాయుడు పెంచల నాయుడుల ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక కార్యక్రమాలను, పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, పూజలు నిర్వహించారు. తెల్లవారుఝామున ఆంజనేయస్వామి విగ్రహానికి జెండా, స్వామివారికి ప్రత్యేక పూల అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని సందర్శించుకున్నారు. ఈసందర్భంగా పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. మధ్యాహ్నం, రాత్రి భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు భాస్కరనాయుడు, పెంచలనాయుడులు విద్యాకిట్లను పంపిణీ చేశారు. మహిళలచే ప్రదర్శించిన కోలాటాలు అందరినీ విశేషగా ఆకట్టుకున్నాయి. రేలారేరేలా సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడు భాస్కరనాయుడు, నాయుడు పెంచలనాయుడు, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గ్రామ సర్పంచ్ రావిళ్ల వెంకటేవ్వర్లునాయుడు, ఉపసర్పంచ్ కర్ణం వెంకట సుబ్బయ్యనాయుడు, రావిళ్ళ ఆదిశేషయ్య, దొడ్ల సుమన్, తూమాటి తిరుపతినాయుడు, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# సమాజంలో అన్నింటా 'ఆమె'.. మంచిమాటలో భారతి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో అన్నింటా ఆమె(మహిళ) అని ఆత్మకూరు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల తెలుగుఉపాధ్యాయిని వేలూరు భారతి పేర్కొన్నారు. ప్రతి నెలలో చివరి ఆదివారం స్థానిక తెలుగు భారతిసేవాసమితి ఆధ్వర్యంలో మంచిమాట కార్యక్రమం నిర్వహిస్తూ ఒక్కో అంశంపై ఒక్కో వక్తను అతిధిగా ఆహ్వానించి వివరింపజేస్తుంటారు. ఈ ఆదివారం 'మానవపరిణామక్రమంలో స్త్రీపాత్ర' అనే అంశంపై వక్తగా వేలూరు భారతిని ఆహ్వానించారు. ఈసందర్భంగా భారతి ప్రసంగిస్తూ సమాజంలో మహిళ పాత్ర గురించి సుదీర్ఘంగా వివరించారు. ఆరోగ్యకరమైన జాతిని కని జాతిని నిలబెట్టింది స్త్రీ అని, పిల్లలకు పాలిచ్చి రక్షణనిచ్చి వారిని సంస్కరించింది కూడా స్త్రీ అని ఆమె పేర్కొన్నారు. ఔషధమొక్కలు సేకరించి కుటుంబపోషణ చేసిందని, విలువలు, సాంప్రదాయాలు పిల్లలకు నేర్పిందని, కుటుంబం, గోత్రాన్ని ఐక్యంగా ఉంచి సామాజిక బంధాన్ని బలపరిచిందని, వంటవిధానాలు, దుస్తుల తయారీ, ఔషధాల వినియోగం మొదలుపెట్టిందన్నారు. బలమైన, తెలివైన భాగస్వామిని ఎంపికచేసి జాతి అభివృద్ధికి గోహదం చేసిందని ఆమె వివరించారు. వ్యవసాయానికి పునాది వేసి స్థిర జీవనాన్ని ప్రారంభించింది స్త్రీ అని, స్త్రీలు మానవజాతి కొనసాగింపు, సమాజనిర్మాణం, సంస్కృతి పరిరక్షణలో కీలకపాత్ర పోషించారన్నారు. విద్య,వైద్యం, ఆరోగ్యం, ఉద్యోగ,ఉపాధి, ఆధునిక సాంకేతికత, వ్యవసాయం, వంట, తదితర అన్నిరంగాల్లో స్త్రీ తనదైన పాత్ర పోసిస్తూ రాణిస్తుందన్నారు. అయితే ఇప్పటి సమాజంలో స్త్రీ వివక్షకు గురవుతుందన్నారు. ఏదేమైనా అన్నిరంగాల్లో మహిళ పాత్ర ఉంటుందని భారతి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుభారతిసేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, గౌరవాధ్యక్షుడు ఏ.గోవిందరెడ్డి, సహాధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవసలహాదారులు ఎస్.వి.రమణయ్య, కె.వి. శేషారెడ్డి, సోమవరపు యానాదిరెడ్డి, వెలిశెట్టి నారాయణరావు, ఆర్థికకార్యదర్శి ఓ.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు రాఘవేంద్రరావు, రామయ్య స్వామి, ఏ.నారశింహారెడ్డి, ఓ.శ్రీనివాసరాజు, ఎస్.రామ్మోహన్‌రెడ్డి, ప్రచారకార్యదర్శి కలిశెట్టి రవీంద్రకుమార్, కార్యదర్శులు శివరామిరెడ్డి, ఎన్.వెంకయ్య, బి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసులురెడ్డి, కొండూరు అపర్ణాచక్రవర్తి, జయమ్మ, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, తెలుగుభారతిసేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

- హర్షం వ్యక్తం చేసిన ఆగ్రో చైర్మన్ మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్సీ బీదా రవిచంద్రను ఆదివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి, పుష్ప గుత్యాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాలేపాటి మాట్లాడుతూ.. జిల్లాలో సీనియర్ నాయకులు మాకు అత్యంత ఆప్తుడు మొదటి నుంచి స్థిరంగా పార్టీ మారకుండా వైసిపి ప్రభుత్వంలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని తన జ్ఞానంతో ఎదుర్కొంటూ ప్రతిపక్షాలపై తగిన సమయంలో విమర్శలు కురిపిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వ్యక్తి బీద రవిచంద్ర అని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు అత్యంత నమ్మకమైన వ్యక్తిగా ఉంటూ ఎక్కడ కూడా పార్టీకి అప కీర్తికి తావు లేకుండా ఇన్ని సంవత్సరాలు రాజకీయాన్ని కొనసాగించిన వ్యక్తి బీద రవిచంద్రని రానున్న రోజుల్లో ఇలాంటిఉన్నత పదవులు ఎన్నో ఆలంకరించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ధర్మస్థలమంజునాధ ఆలయం వివాదంపై బహిరంగచర్చ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కర్నాటక రాష్ట్రంలోని ధర్మస్థలలో ఉన్న శ్రీమంజునాధ ఆలయం 800సంవత్సరాల పురాతన చరిత్ర కలిగిన హిందువుల పవిత్ర ఆధ్యాత్మికక్షేత్రం కాగా అక్కడ జరిగిన కొన్ని సంఘటనలపై ఆత్మకూరులో వివిధ ప్రజాసంఘాలవారు ఆదివారం సాయంత్రం బహిరంగచర్చ నిర్వహించారు. ఈ ఆలయం జైనమతస్థులధర్మకర్తృత్వం క్రింద నిర్వమించబడుతుందని, రాజ్యసభ నామినేటెడ్ సభ్యుడు దేవేంద్రహెగ్డే నిర్వహిస్తున్నారని, ఈ పవిత్ర ఆలయం చుట్టూ ఆందోళన కల్గించే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని, 1995నుండి 2014వరకు ధర్మస్థలలో బాలబాలికల మిస్సింగ్ కేసులు, హత్యలు, లైంగికదాడులు ఆరోపణలపై ఒక మాజీ సానిటేషన్‌కార్మికుడు విజిల్‌బ్లోయర్ సంచలన వాంగ్మూలం ఇచ్చారన్నారు. ఈ ఆరోపణలు నిజమైతే అత్యంత దారుణమైన మానవహక్కుల ఉల్లంఘనగా నిలుస్తుందన్నారు. ఈ పరిణామాలను పోలీసులు ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదు, విచారణ ఫలితాలు ఏమిటి అని వారు ప్రశ్నిస్తూ అధికారంలో ఉన్న రాజకీయపార్టీలు ఆరోపణలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కూడా పలువురు వక్తలు ప్రశ్నించారు. ఈ ఆందోళనలన నేపద్యంలో బాధితులకు న్యాయంజరిగేలా తమవంతుగా యత్నించాల్సి ఉందన్నారు. ఈమేరకు బహిరంగంగా చర్చించారు. పలువురు తమ అభిప్రాయాలను తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాది కె.వి.శేషారెడ్డి, రైతుసంఘం కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, జి.వి.శివప్రసాద్, హెచ్.హరికృష్ణ, శేషయ్య, వివిధ సంఘాలకు చెందిన మొహ్మద్‌సాధిక్‌హుస్సేన్, గార్లపాటి సురేష్‌బాబు, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# మెడకు ఉరితాళ్లతో నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికుల కడుపులు కొట్టి కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు తొమ్మిదో వార్డులో పిలిచిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బాలాజీ నగర్ సిపిఎం ఆఫీస్ సెంటర్ నుండి పూలే బొమ్మ వరకు వినూత్న రీతిలో మెడకు ఉరితాళ్ళు తగిలించుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. మంత్రిగారు మా కడుపులో కొట్టొద్దు. కాంట్రాక్టర్లకు పనులు అప్పగించొద్దు అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తే ర్యాలీ, నిరసన ధర్నా కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు నెల్లూరు నగర నాయకులు కాయంబు శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.కామాక్షమ్మ, నాయకులు సలోమి మాట్లాడారు. గత 13 రోజుల నుండి సమ్మె చేస్తుంటే నిమ్మకు నీరెత్తిన్నట్లు కూటమి ప్రభుత్వం వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా కార్మికుల జీవితాలు ప్రజల ఆరోగ్యాలు ఇబ్బందులకు గురి అవుతున్నాయని అన్నారు. అభివృద్ధి కరమైనటువంటి విధానాలు చేపట్టకుండా కాంట్రాక్టర్లకు కార్పొరేట్ కంపెనీలకు యావత్తు సంపదను శ్రమను దోచిపెట్టే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. సంవత్సరాల తరబడి నుండి కార్పొరేషన్ కార్మికులుగా ఉన్న వారిని కాంట్రాక్టర్ కింద బానిసలుగా మార్చడం బ్రిటిష్ పాలనలోకి తీసుకు వెళ్లడమేనని విమర్శించారు. ఉన్న హక్కులను కాలర్ రాయడం మంచి పద్ధతి కాదని అన్నారు. తక్షణమే పిలిచిన టెండర్లను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు కాపాడుకునే అంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నెల్లూరు నగరనాయకులు పి.సూర్యనారాయణ, కేవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరో ఇంటర్నేషనల్ పాఠశాలగా మూలాపేట బాలికల ఉన్నత పాఠశాల



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పి4 కార్యక్రమంలో భాగంగా పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఆలోచనలతో నెల్లూరు నగరంలో అద్భుతమైన ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కలిగిన ప్రభుత్వ పాఠశాలలకు నెల్లూరు నగరం ఆద్యమించిందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ప్రకటించారు. స్థానిక మూలాపేటలోని డీఎస్ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో (దేవిరెడ్డి శారద ట్రస్ట్) ఆధ్వర్యంలో అధునాతన నిర్మాణాలు, సౌకర్యాలు కల్పించే దిశగా చేపట్టిన భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలలో కమిషనర్ ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వీఆర్ స్కూల్‌ను కొత్తగా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలగా రూపురేఖలు మార్చిన మంత్రి నారాయణ ఆలోచనలతో నెల్లూరు నగరంలోని మూలాపేట డీఎస్ఆర్ఎం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉండేలా ఉన్నతమైన ఆలోచనలతో మంత్రి నారాయణ చర్యలు చేపట్టి నెల్లూరు నగరంలో వీఆర్ స్కూల్‌ను ఆధునీకరించి నిరుపేదలకు విద్యా వసతులను కల్పిస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఇతర ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణలో భాగంగా డీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూలాపేట గర్ల్స్ హై స్కూల్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దాతృత్వంలో స్టోన్ హౌస్ పేట ఆర్ఎస్ఆర్ పాఠశాలల్లో ఉన్నత స్థాయి సౌకర్యాలను కల్పించి, సరికొత్తగా తీర్చిదిద్దబోతున్నామని తెలిపారు. పి4 కార్యక్రమంలో భాగంగా దాతల ఆధ్వర్యంలో పాఠశాలల్లో జరుగుతున్న ఈ ఆధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని కమిషనర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వారి సోదరులు, ట్రస్ట్ సీఈవో సాయి పాల్గొన్నారు.

# అజ్ఞానమనే చీకటిని పరద్రోలేదే చదువు : మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని జెట్టీ శేషారెడ్డి కళ్యాణ మండపంలో గిరిజన యానాది విద్యా చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన గిరిజన (యానాది) విద్యార్థుల ప్రతిభాపురస్కారాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ.. సమాజంలో విద్యకు ఎంత ప్రాధాన్యం ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. విద్య మనకు సంస్కారం నేర్పిస్తుందిని, విద్య మనకు జీవన శైలిని నేర్పిస్తుందని తెలియజేశారు. అజ్ఞానమనే చీకటిని పరద్రోలేదే చదువేనని తెలియజేశారు. విద్య వల్ల సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. మనం ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదువే మార్గం అని తెలిపారు. గిరిజన విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందించి ప్రోత్సాహించే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన గిరిజన యానాది విద్యా చైతన్య వేదిక నిర్వాహకులు పులి చెంచయ్యకు, విద్యార్థులకు నగదు ప్రధాత పోట్లూరి వెంకటేశ్వర్లు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రతిభాపురస్కారాలు అందుకున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 31వ తేదీ నెల్లూరు జిల్లాలో పర్యటన ఖరారు అయిన సందర్భంగా ఆదివారం నెల్లూరు జిల్లా వెంకటాచలం, చెముడుగుంటలో ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సెంట్రల్ జైలుకు సమీపంలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.


సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


# బ్రిడ్జీలు నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పొట్టే పాలెం, ములుమూడి కలుజులపై బ్రిడ్జీలు నిర్మించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమం 3వరోజు నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలే వెంగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని ఐదు నియోజక వర్గాల ప్రజలు ఈ కలుజు మార్గం గుండా నిత్యం రోజుకు 12వేల వాహనాలలో 50వేల మంది ప్రయాణిస్తున్నారని కలుజుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో కలుజుపై ప్రవహించే నీటి ప్రవాహం వల్ల ప్రయాణికులు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని జిల్లాకి ఎంపీ, ఇద్దరు మంత్రులు ఉండి కూడా ఈ కలుజులపై బ్రిడ్జిలు నిర్మించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలను బలి చేస్తున్నారని కాబట్టి ఇకనైనా వారు వెంటనే స్పందించి పొట్టేపాలెం, ములుమూడి కలుజులపై బ్రిడ్జిలు నిర్మించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పొట్టి పాలెం చంద్రమౌళి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, అల్లాడి గోపాల్, నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, బుచ్చి మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, నాయకులు అట్లా అనిల్, జానా లక్ష్మీ ప్రసాద్, పాదర్తి మస్తానయ్య, ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, శ్రీపతి వెంకయ్య, మబ్బు పుల్లయ్య, గడ్డం శివకుమార్, అబ్దుల్లా, శ్రీపతి దయాకర్, వి.వెంకట రమణయ్య, రాపూర్ రమేష్, పాదర్తి నారాయణ, పాదార్తి మస్తాన్, గంగాల వెంకటరమణయ్య, కోటపూడి సుబ్రహ్మణ్యం, కొర్ర చిన్న వెంకయ్య, పసల వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీకి వైసీపీ నాయకులు శుభాకాంక్షలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా 3వ డివిజన్ వైసిపి నేతలు, యువత చంద్రశేఖర్ రెడ్డిని ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా 9వ డివిజన్ వైసిపి నాయకురాలు ధనుజారెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.